




19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 28 నవంబర్ 2025


## ఓటుకు విలువ... నాయకుడి నిజమైన గౌరవం...

# ప్రజల ఆమోదంలోనే!



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ప్రజాస్వామ్యంలో ఓటు పత్రం కేవలం ఒక కాగితం కాదుఅది ప్రజల చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఎన్నికల సమయంలో ఇచ్చే ఓటు మాత్రమే ఒక నాయకుడిని గెలిపిస్తుందా? లేదా ప్రజలు ఏకగ్రీవంగా మద్దతు ఇస్తేనే నిజమైన నాయకత్వం రూపుదాలుస్తుందా? ఈ ప్రశ్న ఈరోజు రాజకీయ వాతావరణంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది.ఓటు ఉన్న చోట

మిగతా 2 లో..

## పదవ తరగతి ఫలితాల్లో నూరుశాతంఉత్తీర్ణతే లక్ష్యం

**చేర్యాల జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్**

**మంచి ఫలితాలు సాధించి... జిల్లా ప్రతిష్ట పెంచాలి**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

కంది మండలం , చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో జరుగుతున్న బోధనా పద్ధతులను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులను సిలబస్ ఎంతవరకు పూర్తయింది, రెగ్యులర్, ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతున్నాయి అన్నవిషయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులు బాగా నిర్వహిస్తున్నారని, చక్కగా చదువుకుంటున్నట్లు విద్యార్థులు కలెక్టర్కు తెలిపారు

మిగతా 2 లో..

# జీరో బ్యాంక్ ఖాతా కొత్తగా తప్పనిసరి

**తొలి రోజు నామినేషన్లకు ఇబ్బంది**

**ఎన్నికల అధికారుల నిబంధనతో అభ్యర్థులు**

**బ్యాంకుల వద్ద భారీ రద్దీ**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలైన మొదటి రోజే జీరో బ్యాలెన్స్ కొత్త బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అనే ఎన్నికల అధికారుల నిబంధన అభ్యర్థులను తీవ్ర

మిగతా 2 లో..

## మండలాల్లో నామినేషన్ల సందడి

**మొదటి రోజునే భారీ స్పందన**



గ్రామపంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో కంది, సంగారెడ్డి మండలాల్లో నామినేషన్ ప్రక్రియకు మంచి స్పందన లభించింది. తొలి రోజున ప్రజాప్రతినిధుల

మిగతా 2 లో..

## నామినేషన్ ప్రక్రియను

# సజావుగా నిర్వహించాలి

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**



**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ హవేలీ గన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో రేగోడు, శంకరంపేట ఆర్, అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల

మిగతా 2 లో..

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తాం



2 లో..

## నామినేషన్ ప్రక్రియను
# సజావుగా నిర్వహించాలి





(మొదటి పేజీ తరువాయి..)

స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకీర్ అలీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీరో బ్యాంక్ ఖాతా కొత్తగా తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి..)

ఇబ్బందులకు గురిచేసింది. నామినేషన్ వేసేందుకు వచ్చిన అనేక మంది అభ్యర్థులు కొత్త జీరో అకౌంట్ లేని కారణంగా నామినేషన్లు దాఖలు చేయలేక వెనుదిరగాల్సి వచ్చింది.తొలి రోజు మండలంలోని బ్యాంకుల వద్ద అభ్యర్థులు, వారి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నిలబడి కొత్త అకౌంట్లు తెరవడానికి ప్రయత్నించారు. అయితే ఒకేరోజు అకౌంట్లు ఇస్తున్నారా? ఏమైనా అదనపు పత్రాలు అవసరమా? వంటి అనుమానాలతో బ్యాంకుల దగ్గర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.కేవలం మూడే రోజులు నామినేషన్ల గడువు ఉండగా జీరో అకౌంట్ నిబంధన అభ్యర్థులకు బెడదగా మారింది.రాజకీయంగా రిజర్వేషన్ వచ్చిన స్థానాల్లో కుల ధ్రువీకరణ పత్రాలు కూడా ఆలస్యంగా రావడం ఇబ్బందులను రెట్టింపు చేసింది.అభ్యర్థులు తెలిపారు"ఎన్నికలకు ఏ బ్యాంక్ అకౌంట్ అయినా సరిపోతుంది. ఎన్నికల తేదీల లోపు చేసిన ఖర్చును అదే అకౌంట్‌లో చూపించడానికి అనుమతించాలి. కొత్త జీరో అకౌంట్ తప్పనిసరి నిబంధన తొలగించాలి" అని అభిప్రాయపడ్డారు.అనేక మంది అభ్యర్థులు ఎన్నికల అధికారులను అభ్యర్థించారుబ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలిజీరో బ్యాలెన్స్ అకౌంట్లు వేగంగా జారీ చేయాలినామినేషన్ల గడువు తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులను తగ్గించే చర్యలు తీసుకోవాలి జీరో అకౌంట్ నిబంధనతో మొదటి రోజే నామినేషన్ల సంఖ్య భారీగా తగ్గిపోవడంతో, మండల వ్యాప్తంగా ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తాం

## ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల పరిశీలకురాలు భారతి లక్పతినాయక్ అన్నారు.గురువారం పాపన్నపేట్ ఎంపీడీవో కార్యాలయంలో మొదటి దశ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్యతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి భారతి లక్పతినాయక్ మాట్లాడారు.గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, జిల్లాలో పకడ్బందీగా, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఓటుకు విలువ... నాయకుడి నిజమైన గౌరవం... ప్రజల ఆమోదంలోనే!

(మొదటి పేజీ తరువాయి..)

అభిప్రాయం ఉంటుంది.ఓటు అంటే ప్రజాస్వామ్య శ్వాస. ప్రజలు ఓటు వేయగలిగితేనే నేతల పనితీరు నిర్ణయం ఉంటుంది.ఒక ఓటు మారితే ఫలితం మారుతుంది ఒక నిర్ణయం మారితే భవిష్యత్తు మారుతుంది.ఏకగ్రీవం అంటే ఓట్లు అవసరం లేకపోవడమా?ఏకగ్రీవం అంటే ప్రతిఒక్కరు ఒకే నాయకుడిని అంగీకరించడం.అది విశ్వాసంతో రావచ్చులేదా ప్రతిపక్షం లేకపోవడం వల్ల కూడా రావచ్చు.అందుకే ప్రశ్న: నాయకుడిని గెలిపించేది బలవంతపు ఏకగ్రీవమా? లేక ప్రజల హృదయాల నుండి వచ్చే నిజమైన ఏకగ్రీవమా?

***ఓటు విలువ ప్రజాస్వామ్య పునాది..***

ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా. ఓటు వేయకపోతే విమర్శించే హక్కు సగం మాత్రమే ఉంటుంది.ఓటు అమ్ముకోవడం అంటే భవిష్యత్తు అమ్ముకున్నట్టే.ఓటు విలువను అర్థం చేసుకున్న ప్రజలే మంచి నాయకులను తీర్చిదిద్దుతారు.

***నిజమైన నాయకుడు అంటే ఏమిటి?***

ప్రజల సమస్యలు వింటాడు పని చేస్తాడు వాగ్దానాలను నిలబెట్టుకుంటాడు మరియు తన గెలుపు ఓటుతోనా, ఏకగ్రీవమోనన్నది కాదు ప్రజల విశ్వాసంతో వచ్చింది అనే గౌరవం కలిగి ఉంటాడు.

***ప్రజలకు సందేశం***

“మీ ఓటు మీ భవిష్యత్తు.ఓటు అమ్మకండి,విలువ తగ్గనీయండి,నాయకుడిని పరీక్షించి ఎన్నుకోండి.”ఏకగ్రీవం అంటే ఒక నాయకుడిని ప్రజలు ప్రేమతో, నమ్మకంతో ఎన్నుకున్న గ్రహిక.ఏకగ్రీవానికి నిజమైన శక్తి ఓటు యొక్క విలువ తెలుసుకున్న ఓటర్లోనే ఉంది.

# పదవ తరగతి ఫలితాల్లో నూరుశాతంఉత్తీర్ణతే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి..)

. విద్యార్థులందరికీ ప్రతిరోజూ స్నాక్స్ అందుతున్నాయా, మిడ్‌డే మీల్ నాణ్యత ఎలా ఉంది, అనే విషయాలపై ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరాతీసారు .పాఠశాల హాజరు శాతం, పదవ తరగతి విద్యార్థుల ప్రిపరేషన్, మాక్ టెస్టులు ఎంతవరకు నిర్వహిస్తున్నారన్న అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత క్రమశిక్షణతో చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈసారి మంచి మార్కులు సాధించి పాఠశాల పేరును ,జిల్లా పేరును ఉన్నతంగా నిలబెట్టాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై మరింత ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అకడమిక్ సపోర్ట్ అందించాలని సూచించారు . కలెక్టర్ వెంట విద్యా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మండలాల్లో నామినేషన్ల సందడి

(మొదటి పేజీ తరువాయి..)

పోటీ ఉత్సాహంగా కొనసాగింది.

**కంది మండలం:**

కంది మండలంలో తొలి రోజే 17 మంది సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.అలాగే 37 మంది వార్డ్ మెంబర్ అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించారు.

**సంగారెడ్డి మండలం:**

సంగారెడ్డి మండలంలో సర్పంచ్ పదవికి 11 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు.వార్డ్ మెంబర్ల కోసం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.ఈ నామినేషన్ సంఖ్యలతో రెండు మండలాల్లో రాజకీయ వేడి మరింత పెరిగింది. గ్రామాలందులో చర్చలు, వ్యూహాలు, సమీకరణాలు వేగం పెంచుకున్నాయి. రాబోయే రోజుల్లో మరింత మంది అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియలో పాల్గొనే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి

## - నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**రేగోడు మేజర్ న్యూస్:**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డిఓ రమాదేవి తో కలిసి గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మెదక్ డివిజన్ పరిధిలోని లోని ఆరు మండలాల్లో మొదటి విడతగా రేగోడు ,అల్లాదుర్గ్ పెద్దశంకరంపేట్,పాపన్నపేట్, టేక్మాల్ ,హవేలీ ఘన్పూర్, మండలాల్లో 160 సర్పంచ్లు,1402 వార్డు సభ్యుల ఎన్నికలు ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నీబంధనల ప్రకారం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు.నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి మెదక్ జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ ,తాహసిల్దార్ దత్తారెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ అభ్యర్థిగా రాధిక రామాగౌడ్ నామినేషన్

## 20 ఏళ్ల సేవా పయనానికి కొనసాగింపుగా ప్రజానీకం ఆశీర్వాదం కోరుతున్న కుటుంబం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో నామినేషన్ దాఖలు కొనసాగుతున్నాయి. తొలి రోజు మల్కాపూర్, తెర్పోల్, మునిదేవునిపల్లి, తొగర్ పల్లి, మారేపల్లి క్లస్టర్లలో నామినేషన్లు దాఖలు అయ్యాయిసైదాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట రాధికా రామాగౌడ్ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భం గా ఆమె కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, అనుచరులు భారీగా పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం రాధికా రామాగౌడ్ మాట్లాడుతూ:"మా కుటుంబం గత 20 సంవత్సరాలుగా సైదాపూర్ అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తోంది. గ్రామాభివృద్ధి, శుద్ధి నీటి సమస్యల పరిష్కారం, వృద్ధులకు సంక్షేమం, మహిళా సాధికారిక ప్రధాన లక్ష్యాలు. ఈసారి ప్రజలు నాకు అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను" అని పేర్కొన్నారు.గ్రామంలో ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ రాధికా నామినేషన్కు మద్దతు తెలిపారు. నామినేషన్తో సైదాపూర్లో ఎన్నికల వేడి మరింత పెరిగింది.



# మొదటి రోజు ఏడు సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

**రేగోడు మేజర్ న్యూస్:**

మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గురువారం రేగోడులో 18 గ్రామ పంచాయతీలకు గాను ఏడు మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని వార్డు మెంబర్లకు ఎలాంటి నామినేషన్లు రాలేదని ఎన్నికల అధికారి ఎంపిడిఓ సీతారావమ్మ తెలిపారు.

# నామినేషన్ల నిర్వహణ ప్రక్రియ ఏర్పాట్ల పరిశీలన

## -జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ భారతీ లక్పతీనాయక్

**రేగోడు మేజర్ న్యూస్:**

మొదటి విడత గ్రామపంచాయితీ నామినేషన్ల ఎన్నికల నిర్వాహణ నామినేషన్ స్వీకరణ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ భారతీ లక్పతీనాయక్, మెదక్ జిల్లా అదన కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈవో ఎల్లయ్యతో కలిసి రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పరిశీలించారు.వారు మాట్లాడుతూ రేగోడు మండల పరిషత్ కార్యాలయం మొదటి అంతస్తులో నిర్వహిస్తున్న నామినేషన్ స్వీకరణ ప్రక్రియను క్రిందకు మార్చాలని ఆదేశించారు.అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా రిటర్నింగ్ అధికారులు సహకరించాలని పలు సూచనలు చేసినట్లు ఎంపీడీవో సీతారావమ్మ పేర్కొన్నారు.

# పాపన్నపేట విద్యుత్ శాఖ ఏడిఈ గా వెంకటేశ్వరరావు...

**పాపన్నపేట,మేజర్ న్యూస్:**



పాపన్నపేట మండల విద్యుత్ శాఖ ఏడీఈ గా వెంకటేశ్వరరావును నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఇప్పటివరకు జిన్నారం ఏ ఈ గా పనిచేసి పదోన్నతి పై పాపన్నపేట కు వచ్చారు. ఇప్పటి వరకు ఇంచార్జి ఏడీఈగా మోహన్ బాబు వ్యవహరించారు.

# ఏజెంట్లను మోసం చేసిన వ్యక్తుల రిమాండ్

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



టమోటా ల వ్యాపారంతో ఏజెంట్ లను మోసగించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సీఐ శ్రీను తెలిపారు. గురువారం రూరల్ పీఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఉన్న జయరాంరెడ్డి టమాటా తోటలో టమాటలు లోడు ఉన్నాయని, బండి పెట్టాలని జమ్మికుంటకు చెందిన టమాటా వ్యాపారి గుర్రం పర్శరాములు కు మిరుదొడ్డి మండలము కొండాపూర్ కు చెందిన నెవూరు శేఖర్ రెడ్డి, దుబ్బాక మండలము గంబీర్పూర్ కు చెందిన మ్యాదరి కృష్ణ మనోహరు లు చెప్పగా, పర్శరాములు 18వ తేదీన అతని హమాలీ ని, డ్రైవర్ ను లోడు కోసం బుస్సాపూర్ కు పంపాడు. కాగా శేఖర్ రెడ్డి, మనోహర్ లు రైతులకు తెలియకుండా పర్శరాములు నుండి రూ. 50 వేలను తీసుకుని అక్కడి నుండి వెళ్లిపోయారు. రైతు వారిని డబ్బులు అడిగి మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్దనుండి రూ. 50 వేల తో పాటు, 3 సెల్ ఫోన్ లు, ఒక పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. నేరస్థులను పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన యస్ ఐ రాజేష్, కానిస్టేబుల్ రాజు, విష్ణు లను రూరల్ సీఐ శ్రీను అభినందించారు.

# కోకో క్రీడల మహోత్సవానికి పటాన్ చేరు సన్నద్ధం

## బాల బాలికల క్రీడలకు 28వ తేదీ ముహూర్తం ఖరార్...

## తెలంగాణ అండర్ 14 కోకో బాల బాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్...





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

రాష్ట్రస్థాయి క్రీడలకు పటాన్ చేరు పట్టణం మరోసారి వేదికగా నిలువనుంది పటాన్ చేరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా నేటి నుండి మూడు రోజులపాటు 30వ తేదీ వరకు 44వ తెలంగాణ అండర్ 14 కోకో బాల-బాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్ 2025 పోటీలు ఘనంగా జరగనున్నాయి. స్థానిక శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి సౌజన్యంతో కోకో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. గురువారం ఉదయం పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మైత్రి మైదానంలో క్రీడల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. 33 జిల్లాల నుండి తరలివచ్చే క్రీడాకారులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి సదుపాయంతో పాటు అల్పాహారం భోజనం సదుపాయాలు సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి బాల - బాలికలు భారీ సంఖ్యలో తరలిరానున్నట్లు ఆయన తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు కోకో పోటీలను విశాలంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి జిల్లా నుంచి వచ్చే క్రీడాకారులకు సమగ్ర వసతులు భద్రత ఏర్పాటు చేయబడుతున్నాయని వెల్లడించారు. బాల బాలికల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు అద్భుత వేదికగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ పోటీల ద్వారా రాష్ట్రానికి భవిష్యత్తు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు గా సిద్ధమవుతారని ఎమ్మెల్యే ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోకో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హరి కిషన్, కార్యదర్శి శ్రీకాంత్, పటాన్ చేరు సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే ఫౌండేషన్ సేవలు అమోఘం

## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎమ్మెల్సీ తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి





**జిన్నారం మేజర్ న్యూస్:**

ఆర్కే ఫౌండేషన్ పేద ప్రజల కోసం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు అన్నారు. గురువారం కాజిపల్లి శివారులోని జిఎంఆర్ కాలనీలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిన్నారం మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి తో కలిసి ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య బృందం ముఖ్య అతిథులకు, స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నిరంతరం ఆర్కే ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు. పారిశ్రామికవాడలోని పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఆర్ వి ఎం ఆసుపత్రి వైద్య బృందం కంటి ,షుగర్, కార్డియాలజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 32 మందికి ఇన్ హౌస్ చికిత్సలు నిర్వహించి రిఫరల్ సూచించారు. మొత్తం 256 మంది రోగులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు దండే శ్రీకాంత్, దండే శ్రవణ్ , శశాంక్, ఫౌండేషన్ సభ్యులు, మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, పారిశ్రామికవాడ ప్రజలు, కొండరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నుంచి ఊట్లకు బస్సు సౌకర్యం కల్పించాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీలోని ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకు జీడిమెట్ల డిపో బస్సులను నడపాలని మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి డిపో మేనేజర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం జిన్నారం మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపాలిటీకి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో జిన్నారం మున్సిపాలిటీకి సికింద్రాబాద్ నుంచి ఊట్ల వరకు ఆర్టీసీ బస్సులు నడిచేవని గుర్తు చేశారు. తీరా బస్సు సౌకర్యాన్ని నిలిపివేయడంతో ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు ఉదయం సాయంత్రం వేళల్లో అనేక రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ బాలనగర్, ఐడిపిఎల్, సూరారం, దుండిగల్, అన్నారం మీదుగా జిన్నారం వరకు తిరిగి బస్సులను పునరుద్ధరించాలని అధికారికి విన్నవించారు. ఇందుకు డిపో అధికారులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బ్రహ్మేందర్ గౌడ్, నిఖిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజ

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

నేడు పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో 20వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప స్వామి మాలదారులు, భక్తులు, ప్రజలు, భారీ సంఖ్యలో పూజా కార్యక్రమానికి హాజరై..స్వామి వారి కృపకు పాత్రలై..తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలు పార్కింగ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# కలివేముల సర్పంచ్‌కు నామినేషన్

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

కంది మండలం కలివేముల గ్రామ సర్పంచ్ పదవికి మధుసూదన్ రెడ్డి దంపతులు మంగళవారం నామినేషన్లు దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన తమ ప్రధాన లక్ష్యాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల మద్దతు తమకు బలమని, ఎన్నికల్లో విజయం సాధించి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ నామినేషన్‌తో కలివేముల గ్రామ రాజకీయాల్లో చురుకుదనం నెలకొంది.

# వాటర్ బాటిల్స్ పంపిణి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మొగుడంపల్లి మండలంలోని ఎంపీ యు పి ఎస్ ఇప్పపల్లి పాఠశాలలో హష్మీ ఫరహత్ ఉర్దూ మీడియం మరియు తెలుగు మీడియం ఉపాధ్యాయురాలు గారి అన్నయ్య ఎండి ఇబ్రహీం గారి కుమారుడు ఎండి అలీ గారి జన్మదిన సందర్భంగా బుధవారం నాడు ఇప్పేపల్లి పాఠశాల ఉర్దూ మరియు తెలుగు మీడియం విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ చేయడం జరిగింది. ఇబ్రహీం తన పిల్లల పుట్టినరోజు గాని, పెళ్లిరోజు సందర్భంగా గాని ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఏదో ఒక రూపంలో మానవ దృక్పథంతో సేవ చేస్తూనే ఉంటాడు, పాఠశాల విద్యార్థులు మరియు ప్రధానోపాధ్యాయులు శాంత్ కుమార్, ఎస్ జి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య ఉపాధ్యాయులు పాల్గొని, ఎం.డి అలీ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తు వారి మంచి మనసుకు, కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సత్కరించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక సి ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో గురువారం రోజున ప్రత్యేక కార్యక్రమంనిర్వహించినదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిచెరుకు శ్రీనివాస్ రెడ్డి.నూతనంగా మార్కెట్ కమిటి డైరెక్టర్లుగా నియమించబడిన కడుదూరి నరేందర్ రెడ్డి, ఆకుల భరత్, మట్ట కిషన్ రెడ్డి, మెట్ల సంజీవ్, చర్లపల్లి బాల్రెడ్డి మహమ్మద్ అజీజ్,రామారం మహేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లనుశాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన డైరెక్టర్లు మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత రైతుల శ్రేయస్సు కొనుగోలు ప్రక్రియ సరళీకరణ రైతు బంధు రైతు సాధికారత పథకాల అమలు వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.రైతులకు అందే సేవలను మరింత విస్తరించేందుకు డైరెక్టర్లు చురుకైన పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆంగ్ల భాష నేర్చుకుంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ఆంగ్ల భాషను నేర్చుకున్న వ్యక్తి ప్రపంచం చుట్టి రావడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్టీఏ) నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో జూనియర్ (6,7,8 తరగతులు), సీనియర్ (9,10 తరగతులు)విద్యార్థులకు మండల స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎడిక్వెస్ట్ టాక్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈఎల్టీఏ నంగునూరు మండల అధ్యక్షుడు జి. కన్యాలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, మగ్ధుంపూర్, గట్లమల్యాల పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, రమేశ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషతో పాటు ఆంగ్లం నేర్చుకోవాలని సూచించారు. నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి మాట్లాడుతూ ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని చెప్పారు. మగ్ధుంపూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్.ఎం. దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు తరచూ ప్రతిభా పరీక్షలు నిర్వహించడం వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలను సులభంగా ఎదుర్కొంటారని చెప్పారు. గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా జరిగే ప్రతిభా పరీక్షలను రాయడం వల్ల పోటీ పరీక్షల విధానం తెలుస్తుందని అన్నారు. ఎడిక్వెస్ట్ టాప్ కాంపిటీషన్ లో జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి జూనియర్ విభాగంలో నంగునూరు ఉన్నత పాఠశాలకు చెందినసి.హెచ్.సిరి, సీనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ నర్మెట కు చెందిన ఆర్.జశ్విత మొదటి స్థానంలో నిలిచారు. కేజీబీవీ మోడల్ స్కూల్స్ సీనియర్ విభాగంలో టీజీఎంఎస్ అక్కెనపల్లికి చెందిన కె.వెన్నెల, జూనియర్ విభాగంలో జె.మనోజ్ఞ మొదటి బహుమతులు గెలుచుకున్నారు. తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ రాత పరీక్ష పోటీలలో జడ్పీ పాఠశాలల విభాగంలో జూనియర్ విభాగంలో నంగునూరు ఉన్నత పాఠశాలకు చెందిన వై.భార్గవ్ రెడ్డి, సీనియర్ విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాలకు చెందిన వై.ప్రణవి మొదటి బహుమతి తి అందుకున్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాలల నుంచి జూనియర్ విభాగంలో నర్మెట కేజీబీవీకి చెందిన ఎన్.శిరీష, సీనియర్ విభాగంలో నర్మెట కేజీబీవీకి చెందిన ఎన్.శ్రీజ ప్రథమ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డులు, ధ్రువపత్రాలను అందజేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వై.రాంగోపాల్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జి.కన్యాలాల్ మాట్లాడుతూ మండల స్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు డిసెంబర్ 18 వ తేదీన సిద్దిపేటలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు వి.ప్రభాకర్ రెడ్డి, భూపతిరెడ్డి, అశ్రఫ్, వనిత, సుశీల, హమీదా బేగం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇంగ్లీష్ లాంగ్వేజ్ పోటీలలో ప్రతిభ చాటిన లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు..

**దుబ్బాక మేజర్ న్యూస్....**



దుబ్బాక మున్సిపల్ పరిధిలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుంపలపల్లి లో నిర్వహించిన ఇ ఎల్ టి ఏ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల స్థాయి పోటీలలో తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేట విద్యార్థులు సీనియర్ విభాగంలో ఒలంపియాడ్ లో పదవ తరగతికి చెందిన శివ్య ప్రథమ స్థానం, 8వ తరగతికి చెందిన అమూల్య ద్వితీయ స్థానం, ఉపన్యాసంలో సిరివెన్నెల మొదటి స్థానం, జూనియర్ విభాగం ఉపన్యాసంలో ఆరవ తరగతికి చెందిన ఇందిరా సృజిత మొదటి స్థానం పొందారు. ఎల్టా చైర్మన్ అండ్ మండల విద్యాధికారి జోగు ప్రభుదాసు కార్యక్రమ నిర్వాహకులు ఎల్టా కన్వీనర్ ముజీబ్ అలీ విజేతలకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ సుభాష్ చంద్రబోస్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. సీనియర్ జూనియర్ విభాగాలలో ఒలంపియాడ్ ఉపన్యాసం లో మొదటి రెండు స్థానాలు తమ విద్యార్థులు పొందడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు హర్షం వ్యక్తం చేశారు.

# సంగారెడ్డి నర్సింగ్ సీట్లకు స్పందన నామమాత్రం

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో గురువారం నర్సింగ్ కోర్సుల ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డా. వసంతరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కౌన్సెలింగ్‌లో మొత్తం 325 సీట్లకు గాను కేవలం 123 సీట్లు భర్తీ అయినట్లు అధికారులు తెలిపారు.వెంటనే కేటాయించిన నర్సింగ్ కళాశాలల్లో హాజరు నమోదు చేసుకొని, అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యార్థులకు జిల్లా వైద్యాధికారి సూచించారు

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**

న్యాల్కల్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. గ్రామంలో కిరాణా వ్యాపారి తెలుగు అంజన్న తన దుకాణంలో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయిస్తూ, అధిక ధరలకు అమ్ముతున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం సాయంత్రం హద్నూర్ పోలీసులు ఆకస్మిక దాడులు చేపట్టారు.దాడిలో మొత్తం 20 మద్యం బాటిల్స్ స్వాధీనం చేశామని పోలీసులు తెలిపారు. వీటిలో ఇంపీరియల్ బ్లూ 4 బాటిల్స్, ఆఫీసర్ ఛాయిస్ 8 బాటిల్స్, డీకే బ్రాండ్కు చెందిన మరో 8 బాటిల్స్ ఉన్నట్లు ఎస్ఐ సుజిత్ వివరించారు.అక్రమ మద్యం విక్రయానికి పాల్పడిన దుకాణ యాజమాని అంజన్నపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బక్క మంజుల బలరాం నామినేషన్.



**సంగారెడ్డి, మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మండలం లోనిఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో పంచాయతీ ఎన్నికల వేడి మొదలైన నేపథ్యంలో రాజకీయ వాతావరణం మరింత రగిలిపోతోంది. ఈ క్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బక్క మంజుల బలరాం నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ 'గతంలో ఇస్మాయిల్ ఖాన్ పేటలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. రహదారులు, మౌలిక వసతులు, కాలువల పనులు, లైటింగ్ వంటి ప్రజలకు అవసరమైన సేవలు అందించడానికి కష్టపడ్డాం. ఈ సారి మరోసారి ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం" అని మంజుల బలరాం తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా చేరి మద్దతు తెలపడంతో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పారు.గ్రామ ఎన్నికల సందడి మొదలయ్యేసరికి బక్క మంజుల బలరాం ఎంట్రీతో కాంగ్రెస్ శిబిరం మరింత ఉత్సాహంలో మునిగిపోయింది.

# దోమలను నివారిద్దాం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీలోని 19వ వార్డ్ పోచమ్మ బస్తీలో కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో ఫాగింగ్ చేయించారు. దోమలు వృద్ధి చెందకుండా కాలనీవాసులు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం



**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఎంఈఓ రచ్చ కిష్టయ్య చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయని రాష్ట్ర విద్య పరిశీలన మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్, సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య ఉద్యోగ పదవి విరమణ ఆత్మీయ సన్మాన సభ గురువారం మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సభకు పోతిరెడ్డిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఇంచార్జి హెచ్ఎం తాటికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించారు. ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన కిష్టయ్య ఉన్నత చదువులు చదివి ప్రధానోపాధ్యాయుడిగా, చేర్యాల ఎంఈఓగా పనిచేసి ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి విద్యా సంవత్సరం ముందస్తుగానే బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారని, టీఎల్ఎం మేళా, క్రీడా రంగాలను ప్రోత్సహించి విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అందరితో కలిసి మెలిసి సౌమ్యుడిగా మంచితనానికి మారుపేరుగా చేర్యాల ప్రాంతంలో విద్యార్థులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ సభలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం పదవి విరమణ పొందిన ఎంఈఓ రచ్చ కిష్టయ్య ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సెక్టోరియల్ అధికారి రమేష్, బేతి భాస్కర్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా ఒక అకౌంట్ ఏర్పాటు చేసి నిధులను నేరుగా గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామ పంచాయతీలకు గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, కార్మికుల వేతనాలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిధులు వాడుకునే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కొంత మెరుగయిందన్నారు. అన్ని గ్రామపంచాయతీలో నిర్మించిన స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు, రైతు వేదికలు,ప్రతి ఇంటికి మరుగుదొడ్లు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పేరాల తిరుపతి రావు,మండల ప్రధాన కార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి,నాయకులు రజినీకర్ రెడ్డి,సతీశ్, భూపాల్,యాదగిరి, రాజమౌళి,లవన్ రెడ్డి, దేవులపల్లి రాజమౌళి, నరేశ్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌లను ఘనంగా సన్మానించిన మల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక నియోజక వర్గానికి నూతనంగా నియమించబడిన వివిధ మండలాల మార్కెట్ కమిటి చైర్మన్లు. దుబ్బాక మార్కెట్ కమిటి ఛైర్మెన్ కొంగరి రవి. మిర్ దొడ్డి అక్బర్ పేట-భూంపల్లి మార్కెట్ కమిటి ఛైర్మెన్ బొమ్మెర సంయుక్త. తోగుట మార్కెట్ కమిటి ఛైర్మెన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) చేగుంట మార్కెట్ కమిటి ఛైర్మెన్ తాడేం వెంగళరావు లను ఘనంగా సన్మానించిన మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు. ఈ సందర్భంగా గురువారం రోజున హైదరాబాద్ లో ప్రత్యేక కార్యక్రమం సందర్భంగామల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు. దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి. చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు తమ స్వగృహనికి ఆహ్వానించి అతిధి పూర్వకంగా శాలువాలతో ఘనసత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కొత్త చైర్మన్‌లు భవిష్యత్తులో మరింత ప్రజాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నిబద్ధత ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావం ప్రశంసనీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు విశేషంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు సులభమైన మార్కెట్ అనుసంధానం మహిళా సాధికారత సమర్థవంతమైన మార్కెట్ నిర్వహణపై దృష్టి పెట్టాలని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నీతి నిబద్ధతత్తతో సేవా భావంతో పనిచేసి దుబ్బాక నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అందించాలని. రైతు బంధు, రైతు సాధికారత కోసం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు మేలు చేకూర్చేలా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ని సన్మానించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**దుబ్బాక మేజర్ న్యూస్...**



రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామంలో దౌల్తాబాద్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మార్కెట్ అభివృద్ధి రైతు సంక్షేమం పారదర్శక సేవల కోసంకనకయ్య యాదవ్ కృషిని ప్రశంసిస్తూభవిష్యత్తులో ప్రజాభివృద్ధికి మరింత సేవ చేయాలని శ్రీనివాస్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి,(అమర్) మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ జీడిపల్లి స్వామి సోలిపేట ప్రసాద్ రెడ్డి. మహేష్ యాదవ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజక వర్గనూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌లను ఘనంగా సత్కరించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచారి

**దుబ్బాక మేజర్ న్యూస్...**



నియోజక వర్గంలోని పలు మండలాల మార్కెట్ కమిటి ఛైర్మెన్ లను గురువారం రోజున హైదరాబాద్‌లో తమ స్వగృహంలో మర్యాద పూర్వక ఆహ్వానం పలుకుతూ దుబ్బాక నియోజకవర్గానికి నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్‌లనుశాలువాలతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . వివిధ మండలాల మార్కెట్ కమిటి ఛైర్మెన్ లుతొగుట మార్కెట్ కమిటి ఛైర్మెన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్). దుబ్బాక దుబ్బాక మార్కెట్ కమిటి ఛైర్మెన్ కొంగరి రవి. చేగుంట మార్కెట్ కమిటి ఛైర్మెన్ తాడెం వెంగళరావు. అక్బర్ పేట భూంపల్లి మిరుదొడ్డి. బొమ్మెర సంయుక్త లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సేవా భావం అభివృద్ధి పట్ల కట్టుబాటు ప్రశంసనీయమని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్. పాతూరి వెంకటస్వామి గౌడ్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. సోలిపేట ప్రసాద్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్ పోగుల రాజిరెడ్డి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు మందకోడిగా నామినేషన్లు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మేజర్ న్యూస్మండలంలో గ్రామపంచాయితీ ఎన్నికలకు సంభందించిన ఎన్నికలు మందకోడిగా ప్రారంభమయ్యాయి. గురువారం మొదటి రోజు 27 సర్పంచ్ స్థానాలకు గాను కేవలం 8 నామినేషన్లు, 238 వార్డులకు ఒక్క నామినేషన్ కూడా రాలేదు. శుక్ర,శనివారాలలో ఎక్కువగా ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. ఆయా గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్ల ధరఖాస్తులను తీసుకెళ్లారు. హెల్ప్ డెస్క్ వద్ద ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు.



# గ్రామాల్లో ఎన్నికల సందడి...

## తొలి రోజే మూడు పంచాయతీల్లో నామినేషన్లు... రెండవ సాధారణ ఎన్నికలు గ్రామాల్లో ప్రజాస్వామ్య పండుగకు ముహూర్తం..



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని నందిగామ,బానూర్, క్యాసారం మూడు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో మొదటి రోజు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు. భానుర్ సర్పంచ్ అభ్యర్థి బరిలో ఒక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు మెంబర్ గా నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. క్యాసారం సర్పంచ్ అభ్యర్థిగా ఒక్కరు నామినేషన్లు దాఖలు చేశారు.నందిగామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు నలుగురు దాఖలు చేశారు.నందిగామ వార్డు సభ్యులుగా పదిమంది నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు మూడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు మొత్తం 06సర్పంచులకు, వార్డు మెంబర్లకు 17 నామినేషన్లు స్వీకరించినట్లు, భానుర్ రిటర్నింగ్ అధికారిగా డాక్టర్ ఎన్ యోగి బాబు తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా బి ప్రకాష్, కేసారం మరియు నందిగామ రిటర్నింగ్ అధికారిగా షరీఫ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా జనార్దన్ మరియు సుధారాణి నామినేషన్ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి శ్రీ ఐనిష్ మరియు జిల్లా సహాయక ఎన్నికల అధికారి ఎంపీడీవో యాదగిరి సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు ఎమ్మార్వో రంగారావు హరిశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరిగింది, అని తెలిపారు.ఈ ఎన్నికలకు బందోబస్తు ప్రక్రియను డిఎస్పి ప్రభాకర్ మరియు భాను సిఐ వినాయక కృష్ణ మరియు సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు ఏర్పాటు ను పర్యవేక్షించడం జరిగింది.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**



అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో గురువారం అయ్యప్ప స్వామి మహాపడి పూజ పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ అనుపమ సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో కన్యాస్వామి డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు గురు స్వాములు భక్తులు నియోజకవర్గం అని మండలల ప్రజలు పాల్గొని మహాపడి పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు అలాగే తీర్థప్రసాదలు స్వీకరించారు మహా పడిపూజ విజయవంతం చేసినందుకు స్వాములకు పూజారులకు భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లోళ్ల విట్టల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి యువ నాయకులు అనురాగ్ రెడ్డి లోకేష్ రెడ్డి నియోజకవర్గ నాయకులు స్వాములు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 30వ వార్డు ప్రజలకు అండగా కరుణాకర్ సేవలు మరువలేనిది

## సొంత డబ్బులతో రోడ్లు డ్రైనేజీ సమస్యల పరిష్కారం. వాసవి క్లబ్ లో సేవలు. ప్రజల మనసులు గెలుచుకున్న మానవతావాది





**సంగారెడ్డి మేజర్ న్యూస్..**

ఎన్నిసార్లు అధికారులను, స్థానిక నాయకులను వేడుకున్నా పరిష్కారం రాక నిరాశలో మునిగిపోయిన 30వ వార్డు ప్రజలకు చివరకు అండగా నిలిచింది ఒక సామాన్య సేవామూర్తి చంద్రిక కరుణాకర్.వర్గం కులం పార్టీ అనే బేధాలు లేకుండా, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి ముందడుగు వేసిన ఆయన సేవలు ఇప్పుడు వార్డంతా చర్చనీయాంశమయ్యాయి.కాలనీ పర్యటించి సమస్యలు విన్న కరుణాకర్ బాలాజీ నగర్ కాలనీలో పర్యటించిన కరుణాకర్, ఒక్కో ఇంటి వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు.వార్డులో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ ఏ సమస్య వచ్చినా "మీ కోసం నేను ఉన్నాను మీ ఇబ్బందులు పరిష్కరించటం నా బాధ్యత"అని ధైర్యం చెప్పడంతో ప్రజల్లో నూతన ఆశ కలిగింది డ్రైనేజీ సమస్యకు తక్షణ స్పందనసాయి కృష్ణనగర్‌లో ఏళ్ల తరబడి కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించలేని పరిస్థితి.కమిషనర్ కార్యాలయం దాకా వెళ్లినా ఫలితం కనిపించలేదు.అయితే కాలనీవాసులు చెబుతూ"కరుణాకర్ సార్‌కు చెప్పగానే వెంటనే స్పందించారు. తన వంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. వర్కర్లు దొరకక కొంత ఆలస్యం అయినా, పని ఆపేశాడని ప్రచారం పూర్తిగా అబద్ధం."అని స్పష్టం చేశారు. కాలనీ వాసులు ఆయనపై జరుగుతున్న దురుద్దేశపూర్వక అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.గుంతల మయం అయిన రోడ్లకు ఆయనే 'నాధుడు'వర్షాలతో పూర్తిగా ధ్వంసమైన 30వ వార్డు రోడ్లు, ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగించాయి.ఎవరూ పట్టించుకోని పరిస్థితి.ఈ దృశ్యం చూసి చలించిన కరుణాకర్ సొంత డబ్బులతోనే రోడ్ల గుంతలను నింపించే పనులు చేపట్టారు.ఎటువంటి ప్రచారం లేకుండా, ఎటువంటి రాజకీయ ఆశలు లేకుండా చేసిందంతా ప్రజల కోసమే.ప్రజలు ప్రశంసిస్తూ "ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు కాదు మాకు నిజంగా తోడుగా నిలిచింది కరుణాకర్ గారే"అని అభిప్రా యపడ్డారు.ప్రజలు చెప్పిన మాట ఓట్లలో కనిపించే సంకల్పం వార్డంతా ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోంది "కౌన్సిలర్‌గా నిలిస్తే కరుణాకర్‌కే మా ఓటు" ప్రజలకు చేసిన సేవలు, మాట నిలబెట్టుకునే ధైర్యం, మానవత్వంతో ముందడుగు వేయడయ ఇవన్నీ ఆయనను ప్రజల హృదయాల్లో నిలబెట్టాయి.మానవత్వం ఉన్న మనిషికి ప్రజల వందనంసామాన్య ప్రజల కష్టాలను తమవిగా భావించి పరిష్కారం చూపే వ్యక్తులే అసలు నాయకులు.అలాంటి వ్యక్తే చంద్రిక కరుణాకర్ అని 30వ వార్డు ప్రజలు గర్వంగా చెబుతున్నారు.ప్రజల మాటల్లో"అతడు మా మధ్యనున్న మనిషి మా కోసం పోరాడే మనిషి అతడికి మా ఆశీర్వాదం, మా ఆదరణ ఎప్పటికీ ఉంటుంది."

# స్థానిక పెద్దమఠన్ని సందర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు.

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

సదాశివపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం సదాశివపేట పెద్దమఠమను సందర్శించి జగద్గురువుల గదిగను దర్శించారు.చాలా పురాతనమైనటువంటి మఠం యొక్క నిర్మాణం శిథిలావస్థకు చేరడంతో మఠం నిర్వాహకులు ఎంపీ రఘునందన్ ని అభ్యర్థించడం జరిగింది. దానికి సంబంధించినటువంటి మరమ్మత్తుల గురించి తమనుండీ సహాయం కావాలని అడగడంతో ఎంపీ గారు తప్పకుండా చేస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మఠం పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మఠం లింగానంద స్వామి, దేశ్పాండే ఓదెల మాణిక్ రావు పిల్లోడి విశ్వనాథ్ తోట చంద్రశేఖర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి

## హద్నూర్ ఎస్సై సుజిత్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**




స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని హద్నూర్ ఎస్సై సుజిత్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మండలంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144)సెక్షన్ అమల్లో ఉంటుందని, సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదన్నారు. నాయకులు, ప్రజలు, వాహనదారులు నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎవరైనా ఉద్రిక్త పరిస్థితులను సృష్టించేలా సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అలాగే లావాదేవీల వివరాలు లేకుండా అధిక మొత్తంలో నగదును తరలిస్తే సీజ్ చేస్తామని, వ్యక్తిగతంగా రూ. 50 వేలకు మించి వాహనాల్లో తీసుకెళ్లినా స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ డిసెంబర్ 17వ తేదీ వరకు ఉంటుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. మండల ప్రజలు ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా రూ. 50 వేలకు మించి బయటికి తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. లేనియెడల వాటిని సీజ్ చేసి పత్రాలు తెచ్చి చూపెడితే వాటిని ఇస్తామని వివరించారు. అందుకు ఎన్నికల నియమ నిబంధనలను పాటించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఆయన కోరారు.

# బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాషా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ప్రకటనలో ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డారు.సాయి భాషా మాట్లాడుతూ "తెలంగాణలో మొత్తం 12,735 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో బీసీలకు కేవలం 2,176 రిజర్వేషన్లు మాత్రమే ఇవ్వడం బీసీ సమాజానికే పెద్ద దెబ్బ. ఇది బీసీలను తడి బట్టతో గొంతు కోయడమే" అని ఆక్షేపించారు.అలాగే సంగారెడ్డి జిల్లాలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని పేర్కొన్నారు."సంగారెడ్డిలో 613 గ్రామపంచాయతీలు ఉంటే, బీసీలకు కేవలం 117 రిజర్వేషన్లు మాత్రమే ఇవ్వడం తీవ్ర అన్యాయం. జిల్లా శాతానికి తగ్గ రిజర్వేషన్లు ఇవ్వలేదు" అని అన్నారు.ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీసీ ఓటర్లను ఏకం చేస్తామని హెచ్చరించారు."జనరల్ వచ్చిన చోట ప్రతి ఒక్కరూ బీసీ అభ్యర్థులను నిలబెట్టాలి. ఎక్కడైనా అవకాశం వస్తే బీసీ బిడ్డనే గెలిపించుకుంటాం.

# స్థానిక ఎన్నికలకు నగారా మోగిన వేళా

**జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**మొదటి దశ నామినేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ**

**ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**





**సంగారెడ్డి, నవంబర్ 27:మేజర్ న్యూస్..**

స్థానిక సంస్థల తొలి దశ నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మకంగా భావిస్తున్న పోలింగ్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ స్వయంగా సందర్శించారు. బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన ఆయన, నామినేషన్ ప్రక్రియ పూర్తిగా శాంతియుతంగా సాగేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిని క్లియర్ జోన్‌గా గుర్తించాలి, ఆ పరిధిలో అనుమతి లేని వ్యక్తులను అనుమతించరాదని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులను ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే లోనికి అనుమతించాలని, ఒక అభ్యర్థితో మాత్రమే మూడు మంది సహచరులు కేంద్రంలో ప్రవేశించేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు.

**జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎస్పీ**

ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం, క్రికెట్ కిట్లు వంటి వస్తువులు పంపిణీ చేసినా, ప్రలోభాలకు గురిచేసినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.అలాగే ఎన్నికల ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో ఇతరులను, రాజకీయ పార్టీలను కించపరిచే పోస్టులు పెట్టినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా, వాటిని ఫార్వర్డ్ చేసినా ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లాకు విచ్చేసిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**



జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణను నిస్పాక్షికంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరపడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఇద్దరు అధికారులను పరిశీలకులుగా నియమించింది.జిల్లాకు పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా ఐఏఎస్అధికారి పి. ఉదయ్ కుమార్ ను, వ్యయ పరిశీలకులుగా జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి. రాకేష్ లను నియమించింది. ఎన్నికల ప్రక్రియలో సాధారణ పర్యవేక్షణ, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలకులు పర్యవేక్షిస్తారు.ఎన్నికల పరిశీలకులు ఇద్దరూ జిల్లాకు విచ్చేసారు.గురువారం సాధారణ పరిశీలకులు పి. ఉదయ్ కుమార్, ఐఏఎస్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి కంది మండలం కవలంపేట గ్రామంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను,నామినేషన్లను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలని వారు సూచించారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు.వ్యయ పరిశీలకులు జి.రాకేష్ సంబంధిత అధికారులతో సమావేశమై ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా పై నిఘా ఉంచాలన్నారు. నిబంధనల మేరకు పారదర్శకంగా నడుచుకోవాలని ఆదేశించారు

# రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

సదాశివపేట పట్టణంలో వివిధ వార్డులలో ఎంపీ లార్డ్స్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సమస్య అయినా పగలు రాత్రి చూడకుండా నా వద్దకు వస్తే పరిష్కారం చూపిస్తాను అని అన్నారు 11వ వార్డులో రోడ్డు నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులతో నిర్మాణాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ,భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు మాజీ పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్ సీనియర్ నాయకులు తోట చంద్రశేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఊషన్న గారి శ్రీశైలం, కావలి అనిత పట్టణ ఉపాధ్యక్షులు కూర్చుని సతీష్ సంగమేశ్వర్ సాంబశివ నవీన్ కుమార్. విజయకుమార్ యాదవ్ కార్యకర్తలు పట్టణ ప్రజలు హాజరయ్యారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి . ప్రావీణ్య**

**కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155 , హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721 .**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం జిల్లాలోని కంది మండలం కౌలంపేట, కాశీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ ఐఏఎస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల నామినేషన్ దరఖాస్తు ఫారాలు, సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా రిటర్నింగ్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులు తప్పనిసరిగా జీరో బ్యాంక్ బ్యాలెన్స్ అకౌంట్ వివరాలను సమర్పించాలని, వాటిని కచ్చితంగా నామినేషన్ల ప్రక్రియ మూసేలోపు అందజేసేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు తెలిపారు. సంగారెడ్డి డివిజన్ లోని ఏడు మండలాలలోని 136 గ్రామపంచాయతీలకు సంబంధించి మొదటి విడతలో ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆయా గ్రామాలలో గురువారం ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం 43 మంది రిటర్నింగ్ అధికారులు, 43 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నోటిఫికేషన్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్లు అందుబాటులోకి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రెండు టీంలు తమ పరిధి గ్రామాలలో నిరంతరం అభ్యర్థుల ఎన్నికల ప్రచార తీరు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు కలెక్టర్ వివరించారు . ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ,హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎవరైనా పిర్యాదు లు ,సందేహాలు ఉన్నట్లతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155,హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721, లలోసంప్రదించవచ్చునని తెలిపారు . కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మోహన్ సింగ్ నామినేషన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మండలం హనుమాన్ గడ్డ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మోహన్ సింగ్ నామినేషన్ దాఖలు చేశారు గతంలో సర్పంచ్ గా తాను చేసిన అభివృద్ది కార్యక్రమాలే తనను గెలిపిస్థాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.